స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 12 21-3-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

DNR అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్
నెల్లూరు. ఫోన్ : 0861 - 2301346


a ★★★ hotel with 5 star comforts
D.R. UTTHAMA ★★★ HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# రామోజీరావు చేతిలో పాశుపతాస్త్రంగా చిరంజీవి?

రాష్ట్ర రాజకీయాలలో ఆర్య చాణక్య పాత్ర పోషించడానికి ఈనాడు అధినేత రామోజీరావు సమాయత్త మౌతున్నట్లు చెప్తున్నారు. రామోజీరావు రాజకీయవాది కాదు; రాజకీయాల పట్ల అణువంత ఆసక్తి కూడా లేదు; రాజకీయ పదవులను కాలి గోటితో సమానంగా చూస్తాడు; ఆయన కోరితే రాజ్యసభ సభ్యత్వాల వంటివి వచ్చి ఒళ్లో వాలుతాయి. ఏ రాజకీయ పార్టీలోను ఆయన సభ్యుడు కాదు; కానీ రాష్ట్ర రాజకీయాలన్నీ ఆయన చుట్టూ తిరగడం ఆనవాయితీ. పాతికేళ్ల క్రితం ఎన్టీఆర్‌ను అధికార పీఠం మీద ప్రతిష్ఠింపచేయడంలో రామోజీరావు గారిది కీలక పాత్ర. నాదెండ్ల ప్రహసనంలో ప్రజాగ్రహం పెల్లుబికేట్లు చేయడంలోనూ ఆయనే సూత్రధారి. ఆ పిమ్మట చంద్రబాబును గద్దె పై కూర్చోబెట్టి, తెర వెనుక నుంచి స్వారస్యపు త్రాడు లాగిందీ ఆయనే. రామోజీరావు కన్నెర చేస్తే ఎంత కొమ్ములు తిరిగిన రాజకీయవేత్త అయినా కొసికుడి చూపుకు కాకి పిల్ల వలె మసైపోతారని నానుడి. ఆయన ముచ్చట పడితే, దోగాడే పిల్ల వాడికి కూడా రాజకీయ అందలం దక్కుతుందని భావిస్తారు. అందువల్లే అన్ని పార్టీలకు చెందిన రాజకీయవాదులు ఆయన దర్శనం కోసం ప్రాకులాడుతూ వుంటారు. ఆయన నుంచి పిలుపు వస్తే, బకింగ్ హామ్ ప్యాలెస్ విందుకు ఆహ్వానం వచ్చినంతగా గర్వపడుతారు.

ఇదంతా నిన్నటి కథ. వైఎస్ రాజశేఖరరెడ్డి వచ్చిన తర్వాత కథ అడ్డం తిరిగింది. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే సంబంధాలు నెలకొన్నాయి. రామోజీరావు మీద కక్ష సాధించడంలో తన కడపజిల్లా నేపథ్యం మొత్తాన్ని ప్రయోగించాడు ముఖ్యమంత్రి. ఆయన్ను ఆర్థికంగా, మానసికంగా వ్యాపారపరంగా, నైతికంగా చిత్రహింసలకు గురి చేశాడు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తాన్ని సమీకరించి రామోజీ సంస్థలపై పూర్తిస్థాయి యుద్ధం చేశాడు. భూములు స్వాధీనం చేసుకొని, రామోజీ ఫిల్మ్ సిటీని ధ్వంసం చేయాలని చూశాడు. ఈనాడు దిన

**నటుడు చిరంజీవి రాజకీయ ప్రయోగాన్ని సఫలీ కృతం చేయను, వైఎస్ పదవీ విష్క్రమణను నూటికి నూరుపాళ్లు ఖాయం చేయను రామోజీరావు ఆర్య చాణక్య పాత్రను ఎంచుకొన్నారు.**

తరువ 4వ పేజీలో

## కమ్యూనిస్టులు తి... తి... లు!

కర్నూలు జిల్లా మంత్రి మారెప్ప మంచి మాటకారి. వ్యంగబాణాలు విసరడంలో మహా చమత్కారి. ఆయన నోటికి అడ్డం పోవడానికి చాలా మంది భయపడతారు. ఆలోచన చేసి, రిహార్సల్ జరిపి మాట్లాడే పద్దతి కాదు. సంఘటన జరిగిన స్థానంలోనే ఆశు పద్యాల వలె ధారాపాతంగా వెటకారపు మాటలు వెలికి వచ్చేస్తుంటాయి. సిపిఎం నేత నోముల నర్సింహయ్య, సిపిఐ నేత చాడా వెంకటరెడ్డి కల్సి అసెంబ్లీలోని సిఎం పేషీలోకి వెళ్తూ మారెప్ప కళ్లబడ్డారు. అక్కడే వున్న విలేకరులను పిల్చి, వారిద్దరికీ ఒక కొత్త పేరు పెట్టేశాడు. తి... తి... అని. దాని అర్థం – తింటారు, తిడతారు అని అట. కమ్యూనిస్టుల పోకడను అంత చిన్న మాటలో అంత గొప్పగా విపులీకరించాడు మారెప్ప.

ఒకప్పుడు కమ్యూనిస్టులంటే త్యాగశీలురు, నిప్పు వంటి నిజాయితీపరులు, పేదల పక్షపాతులు, సిద్ధాంతం కోసం ప్రాణమిచ్చే వారనే పేరుండేది. కానీ ఇప్పుడు వారికంటే పైరవీ కారులు ఎవరూ లేరన్న ప్రశస్తి వుంది. అసెంబ్లీ లోపల ప్రభుత్వాన్ని చడా మడా తిట్టడం, ఆ వెంటనే ముఖ్యమంత్రి వద్దకు, మంత్రుల దగ్గరకు ఫైళ్లు చేతిలో పట్టుకొని వెళ్లి, పైరవీలు చేసుకోవడం ఆనవాయితీగా మారింది. వారిని మంచి చేసుకుంటే వివాదాలు, విమర్శలు తప్పుతాయనే ఉద్దేశంతో చాలామంది మంత్రులు వారు కోరిన పనల్లా చేసి పెడుతూ వుంటారు.

తరువ 14వ పేజీలో

RATNAM

Talent Test 2008

Date : 27-4-2008 (Sunday)
Time : 10 a.m. to 12.30 p.m

| FREE | Class | Rank | Free |
|---|---|---|---|
| F R | 6th to 9th<br>10th | 1-5 Ranks<br>1-10 Ranks | TOTAL TUTION FEE FREE |
| E | 6th to 9th<br>10th | 6-10 Ranks<br>11-20 Ranks | 50% Tution Fee free |
| E | 6th to 9th<br>10th | 11-15 Ranks<br>21-30 Ranks | 25% Tution Fee free |

: VENUE :
HARANADHAPURAM Cell : 9246433466
LAKSHMIPURAM Cell : 9246433661
BALAJI NAGAR Cell : 9248048093
BIG BAZAAR Cell : 9248048082

2008 - 2009
Launching CBSE School for Class VI to VIII
ADMISSIONS are in PROGRESS
Separate HOSTEL for BOYS & GIRLS

శ్రద్ధాంజలి



మంచికి, మానవత్వానికి
మారుపేరుగా నిలిచి
మా అభివృద్ధికి అహర్నిశలు
శ్రమించిన మా ఇంటి ఆరాధ్యదైవం
మా తండ్రి గారు
శ్రీ శంకర్‌లాల్ జైన్ గారు
(ఫౌండర్ ట్రస్టీ; జైన్ మందిరం, కాకుటూరు
అధినేత; జైన్ సిల్వర్ ప్యాలెస్, నెల్లూరు)
తేది : 13-03-2008
రాత్రి 11-45 గం॥లకు
స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ శంకర్‌లాల్‌జైన్ గారు

శోకతప్త హృదయాలతో...
మణిలాల్ జైన్ - నరేంద్ర జైన్ మరియు కుటుంబసభ్యులు
జైన్ సిల్వర్ ప్యాలెస్
మండపాలవీధి, నెల్లూరు.
ఫోన్ : 2331372, 2331572
సెల్ : 98490 48073, 98490 48072

## రామోజీరావు

మొదటి పేజీ తరువాయి

పత్రికను ప్రజలలో భ్రష్టు పట్టించడానికి తనశక్తినంతా వాడాడు. మార్గదర్శి డిపాజిట్ల వివాదం ద్వారా ఆయన్ను జైలుకు పంపాలని ప్రయత్నించాడు. దానిలో పెట్టుబడి పెట్టడానికి వచ్చిన విదేశీ కంపెనీలను భయపెట్టి, అనుమతులు రాకుండా చేసి, తరిమి వేశాడు. ఏ రకంగానూ కుదరకపోయే సరికి విశాఖపట్నంలో స్వల్ప భూ సమస్యను కుంటి సాకుగా చూపి అరెస్టు చేయమని పోలీసును ఆదేశించాడు. ఒక వ్యక్తి మీద ఒక ప్రభుత్వం ఇంత విస్తృత స్థాయిలో దాడి చేయడం వూహించని అరాచకమైతే, ఎవరి తోడూ లేకుండా తానొక్కడే దాన్ని తిప్పి కొట్టిన ఘనత రామోజీ రావుది.

ఈ దౌర్జన్యాలకు ప్రతీకారం తీర్చుకోవాలన్న పట్టుదల రామోజీ రావులో సహజంగానే వుంది. అందుకే ఆయన ఆర్య చాణక్య పాత్రను ఎంచుకున్నాడు. అందుకాయన ఎంపిక చేసిన అభినవ చంద్ర గుప్తుడు - చిరంజీవి! రాజకీయ పార్టీ పెట్టాలన్న ఉత్సుకత చూపుతున్న చిరంజీవిని దత్తత తీసుకుని, రాజశేఖర సంహారానికి పాశుపతాస్త్రంగా మలచాలని రామోజీరావు ప్రణాళిక రచిస్తున్నట్లు రాజకీయవర్గాలలో పుకార్లు షికారు చేస్తున్నాయి. ఇది వూహించని పరిణామం. తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో రామోజీ సాన్నిహిత్యం జగమెరిగిన సత్యం. తాను నాటి, నీరు పోసి, పెంచి పెద్దది చేసిన మొక్కపై తోటమాలికి ఎంత ప్రేమ వుంటుందో, చంద్రబాబు పైన రామోజీకి అంత అప్యాయత వుంది. కానీ ఇది ఆప్యాయతల ప్రదర్శనకు తగిన సమయం కాదు. మొదటి అవసరం - శత్రు సంహారం. రాజశేఖరరెడ్డి మరొకసారి అధికారంలోకి వస్తే, ఈనాడు సంస్థలు తుఫాను గాలికి తాటాకుల వలె చలించి పోతాయి. ఆ ప్రమాదం నివారించాలంటే, వైఎస్ గద్దె దిగాలి. ఆ కారణం నెరవేర్చే సామర్థ్యం చంద్రబాబుకు లేదని రామోజీరావు సందేహిస్తున్నారట.

ప్రజాభిప్రాయసేకరణలో జాతీయ ప్రతిష్ఠ కల్గిన సిఎంసి సంస్థ ద్వారా ఇటీవల రామోజీ ఒక సర్వే జరిపించారట. 1998లో కూడా ఇదే సిఎంసి సంస్థ చేత ఒక సర్వే చేయించారాయన. చంద్రబాబుకు 170 సీట్ల వరకు వస్తాయని తేలింది అందులో. ఆ ఫలితం ఈనాడులో ప్రకటిస్తే జనమంతా పగలబడి నవ్వారు. అప్పటికే చంద్రబాబు ప్రభుత్వ వ్యతిరేకత ప్రబలినట్లు కన్పడడమే అందుకు కారణం. అయితే, 1999 ఎన్నికలలో ఆ సర్వే నిజమైంది. ఆ నమ్మకంతో, ఇప్పుడు కూడా సర్వే చేయించారు. అందులో రాజశేఖరరెడ్డి పట్ల ప్రజలలో అభిమానం తరగలేదని, తెలుగుదేశం పార్టీ పట్ల విశ్వాసం పెరగలేదని తేలిందట. దాన్ని చూసినప్పటి నుంచి రామోజీరావు ఆలోచనలో మార్పు వచ్చిందని చెప్తున్నారు. వైఎస్‌ను సింహాసన భ్రష్టుడ్ని చేయాలంటే, చంద్రబాబు చాలడని, అందుకు తగిన పాశుపతాస్త్రం చిరంజీవి మాత్రమే అనే నిశ్చయానికి వచ్చారట రామోజీరావు.

చిరంజీవి రాజకీయ ప్రయోగాన్ని సఫలీకృతం చేయడానికి, వైఎస్ పదవీ నిష్క్రమణను నూటికి నూరుపాళ్లు ఖాయం చేయడానికి విస్తృత స్థాయిలో కసరత్తు జరుపుతున్నట్లు చెప్తున్నారు. ఆ వ్యూహంలో ఒక భాగం - టిఆర్ఎస్‌కు, చిరంజీవికి పెళ్లి చేయడం. ఆ రెండు పార్టీలు ఒక జంటగా జనం ముందుకు వెళ్తే, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్నది నామరూపాలు లేకుండా మసై పోతుందని భావిస్తున్నారు. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో రామోజీరావుకు దగ్గరి సంబంధాలున్నాయి. వ్యక్తిగతంగా తాను తెలంగాణా ఏర్పాటుకు వ్యతిరేకి అయినప్పటికీ, కెసిఆర్‌ను మాత్రం ఎప్పటికప్పుడు మచ్చిక చేస్తుంటాడు. ఆయన మాట కెసిఆర్ కాదనే ప్రసక్తే లేదు.

## సమాచార హక్కు చట్టానికి వివేకా భయపడతాడా?

ఆనం కుటుంబం రాజకీయ ప్రాధాన్యతకు వీఆర్ కాలేజి ఒక హేతువు. పాత రోజులు వేరు. ఇప్పటి ఆనం కుటుంబం వీఆర్ కాలేజీని పాడి ఆవుగా వాడుకొంటున్నది. ఖరీదైన జీవనశైలికి కావలసిన ఖర్చులన్నీ కాలేజి నిధులనుంచే పొందుతున్నది. అందువల్ల దాన్నొక శత్రుదుర్నిరీక్ష దుర్గంగా, మలచి వేశారు. పాకిస్తాన్ అణు కేంద్రం వలె. అక్కడ జరిగేదంతా రహస్యమే. ఏ చిన్న సమాచారం కావాలన్నా ఇవ్వరు. లెక్కలు చెప్పరు. ఎంత వస్తుందో, ఎంత పోతుందో ఎవరికీ తెలియదు.

ఈ నేపథ్యంలో ఏసిసుబ్బారెడ్డి మనుమడు, తెలుగుదేశం నేత ఆనం వెంకటరమణరెడ్డి కాలేజీకి సంబంధించిన సమాచారం అడిగాడట. యాజమాన్యం ఇవ్వలేదు. సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేశాడు. అయినా సమాధానం లేదు. దానితో రాష్ట్ర సమాచార కమీషనర్‌కు అప్పీల్ చేశాడు. రెండు రోజుల క్రితం అక్కడ విచారణ జరిగింది. చట్ట ప్రకారం సమాచారానికి బాధ్యుడైన ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, విచారణకు హాజరు కాకుండా ఒక న్యాయవాదితో వకాల్తా వేశాడు. అది కమీషనర్‌కు కోపం తెప్పించింది. అడిగిన సమాచారం ఇవ్వకుండా న్యాయవాదులను పెట్టి ఆటంకం సృష్టించడమేమిటని మండి పడ్డాడు. న్యాయవాదులకు ఇక్కడ ప్రమేయమే లేదని వెనక్కు పంపివేశాడు. ప్రభుత్వం తరపున హాజరైన రీజనల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్, ఆ కాలేజి యాజమాన్యం పెద్దవాళ్ల చేతుల్లో వుంది, వారిని కాదని చిన్న వుద్యోగులమైన మేమేమి చేయగలమని నిస్సహాయత వ్యక్తం చేశాడట. దానికీ కమీషనర్ కోపగించుకొన్నాడు. నీకు అధికారం వుంది, నువ్వు కాలేజికి వెళ్లి రికార్డులన్నింటినీ సీజ్ చేసి, అడిగిన సమాచారం 30వ తేదీ లోపల ఇవ్వమని ఉత్తర్వు చేశాడు కమీషనర్. చిత్తూరులో ఇదే ప్రకారం చెప్పిన మాట విననందుకు కాలేజి కమిటీని సస్పెండ్ చేశామని, ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరిక చేశారట. 30వ తేదీ లోపల తన ఉత్తర్వులను మన్నించకుంటే భారీ అపరాధరుసుం చెల్లించవలసి వుంటుందని జీతాలలో కోత తప్పదని కూడా హెచ్చరించారట.

కాలేజీలో అంత గుంభనంగా నడపవలసిన వ్యవహారాలు ఏమి వుంటాయి? ఏదో ఒక తప్పు చేసి, అది బయటపడుతుందన్న భయం వుంటే తప్ప, ఎందుకింత దాపరికం? ఇప్పుడు కాలేజి నడుపుతున్నది ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. అబ్బ పుణ్యాన బావి తవ్విస్తే, కొడుకు పుణ్యాన పూడదోసినట్లు, తమ పూర్వీకులు మహోత్కృష్ట స్థాయిలో నడిపిన కాలేజిని భ్రష్టు పట్టిస్తున్నాడు.







# మురిగిపోతున్న సంక్షేమ నిధులు!

జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నాయి.

అధికారుల అవినీతి, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా పథకాలు ప్రజలందరికీ చేరకుండా పోవడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలు కూడా నెరవేరకుండా పోతున్నాయి. 2007-08 ఆర్థిక సంవత్సరం పూర్తికావస్తున్నా సంక్షేమ పథకాల అమలు కోసం కేటాయించిన నిధులు ఖర్చు కావడం లేదు. నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల వెనక్కు వెళ్లే అవకాశం కూడా వుంది. దీని ఫలితంగా అభివృద్ధి మరింత కుంటుపడే ప్రమాదం వుంటుంది.

దుకు సాగలేకపోతున్నాయి. ఒక్క వికలాంగుల సంక్షేమ శాఖ ఒక్కటే నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతుండగా, ఇతర శాఖల వద్ద కోట్ల రూపాయల నిధులు వున్నాయి.

ఎస్సీ కార్పొరేషన్ వద్ద కోటి 50 లక్షలు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) వద్ద రెండు కోట్ల రూపాయలు ఇతర శాఖల వద్ద కూడా ఇంతకన్నా ఎక్కువ మొత్తంలో నిధులు



నిధులు మురుగుతున్న ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం.

జిల్లాలో ఉపాధిహామీ పథకం, పశుక్రాంతి పథకాలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్లు, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖలు, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఇందిర క్రాంతి పథం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయి.

పై శాఖలకు ప్రతి ఏడాది కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుంటుంది. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నా, నిధులు ఖర్చు చేయడంలో మాత్రం సంబంధిత శాఖల అధికారులు పూర్తిగా విఫలమౌతున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నుంచి మంజూరు చేసిన రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ ప్రకటన వెలువడిన వెంటనే రుణాలు మంజూరు చేయడాన్ని రెండు కార్పొరేషన్లు పూర్తిగా నిలిపివేసాయి. దీంతో రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఆయా కార్యాలయాల చుట్టూ ప్రతిరోజు ప్రదక్షణాలు చేస్తూనే వున్నారు.

"అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని" అన్న చందంగా సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకపోయినా అధికారుల అలసత్వం కారణంగా ముం

వున్నాయి. గత సంవత్సరం నిధుల కొరతతో సంక్షేమ శాఖలు పథకాలు మంజూరు చేయకుండా చేతులెత్తేసాయి. ఈ సంవత్సరం నిధులు వున్నా వాటిని ఖర్చుచేయలేని పరిస్థితి ఏర్పడింది.

నిధులు వున్నా, నిధులు లేకపోయినా ఒకే విధంగా మన అధికారులు వ్యవహరిస్తారన్న విషయం తేటతెల్లమయ్యింది. ఉపాధిహామీ పథకం, పశుక్రాంతి పథకం కేవలం ప్రచార, ఆర్భాటాలకే పరిమితమయ్యాయి. పథకాలను ప్రారంభించే సమయంలో కనబరచిన ఉత్సాహం అమలు చేయడంలో చూపించరు మన అధికారులు, పాలకులు. దీంతో సంక్షేమ పథకాలు ప్రారంభ దశలోనే నీరుగారి పోతున్నాయి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నా అభివృద్ధి ఫలాలు మాత్రం పేద ప్రజలకు దక్కడం లేదన్నది వాస్తవం.

ఎస్సీ కార్పొరేషన్ 12 రకాల పథకాలు, ఐటిడిఎ 15 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. అలాగే బి.సి కార్పొరేషన్ నేరుగా లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయకపోయినా, బ్యాంకు లింకేజీ పథకాలకు సబ్సిడీ, మార్జిన్ మనీ విడుదల చేస్తుంటుంది.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఇందిర క్రాంతి పథం ఆధ్వర్యంలో అన్ని రకాల పథకాలు అమలు చేస్తుంది.

పావలా వడ్డీ రుణాలు, భూమి కొనుగోలు పథకం, స్వావలంబన, ఆసరా, తదితర సంక్షేమ అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుంది.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా పొదుపుగ్రూపు సభ్యులకు గ్రూపు ప్రారంభించిన ఆరునెలల తర్వాత కమ్యూనిటీ రివాల్వింగ్ ఫండ్

**ఉపాధి హామీ పథకం, పశు క్రాంతిలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు ఈ యేడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు ఖర్చు పెట్టలేకపోయాయి. దీనికి గల కారణాలను అన్వేషించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.**

కింద ఒక్కో సభ్యురాలికి ఐదు వేల రూపాయలకు తక్కువ కాకుండా మంజూరు చేయాల్సి వుంటుంది. అదే విధంగా బ్యాంకుల ద్వారా పొదుపు గ్రూపులకు రుణాలు ఇప్పించేందుకు సిబ్బంది కృషిచేయాలి.

దీనికి నిధుల కొరతలేకున్నా సిబ్బంది అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా పొదుపుగ్రూపు సభ్యులకు రుణాలు అందడం లేదు. ప్రభుత్వం ఒక ప్రక్క గ్రామీణ ప్రాంతాలలోని మహిళలందరిని పొదుపు గ్రూపుల్లో చేర్పాలని ఆదేశించినా అది నెరవేరకుండా పోతున్నది.

చేసేందుకు బ్యాంకులు ముందుకు రాకపోవడంతో అయోమయస్థితి ఏర్పడింది.

లబ్ధిదారులకు సమాధానం చెప్పలేక, బ్యాంకర్లను ఒప్పించలేక పై శాఖల అధికారులు కిందామీద పడుతున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ శాఖలకు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తుంటారు. ఆయా శాఖలు మంజూరు చేసే ప్రతి పథకం గురించి కలెక్టర్‌కు ముందస్తు సమాచారం అందించాలి.



కోట్ల రూపాయలు పెట్టుకొని రుణాలివ్వని ఇందిర క్రాంతి పథకం ఆఫీసు.

జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజీవ్ యువశక్తి, మైనార్టీ కార్పొరేషన్ల వద్ద సంక్షేమ పథకాలకు సంబంధించి నిధులు వున్నా రుణాలు మంజూరు

అయితే కొన్ని శాఖల అధికారులు నిధుల విషయం గురించి జిల్లా కలెక్టర్‌కు పూర్తి సమాచారం అందించడం

తరువ 15వ పేజీలో




ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

దెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా
ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా
"సమయ్" అలారం టైమ్ పీస్ అందిస్తున్నాము.
1-12-2007 నుండి 31-3-2008 మధ్య
సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

కొత్త తరానికి - కొత్త రాజకీయం

లోక్‌సత్తా పార్టీ

మంచి రాజకీయం కోసం సభ్యులుగా చేరండి.

వాడా వేణుగోపాల్ రెడ్డి
జిల్లా అధ్యక్షుడు

cell : 9866721802

# టైగర్ రొయ్యల సాగు వద్దు!

రొయ్యలసాగు సంక్షోభంలో వున్నందున రొయ్యల రైతులు టైగర్ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గించు కోవాలని జిల్లా రొయ్యల రైతు సంఘం సలహా ఇచ్చింది. సోమవారం జరిగిన సమావేశంలో రైతు సంఘం నాయ కులు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి మాట్లా డారు. టైగర్‌సాగు తగ్గించుకోవడం తోపాటు, ఉత్పత్తి ఖర్చులోను పొదుపు

**దువ్వూరు సలహా**

పాటించాలన్నారు. స్కాంపి సాగుచేసే రైతులు సీడ్‌కు అధిక ప్రాధాన్యత నివ్వాలి. 2005లో కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని అనుసరించి టైగర్ సాగుదార్లు తమ క్షేత్రాలను వెంటనే రిజిష్టర్ చేయించుకోవాలని, స్కాంపీ సాగుచేసే రైతులు ఈ నెలాఖరులోగా రిజిష్టర్ చేయించుకోవాలని సూచిం చారు. ఇటీవల బడ్జెట్‌లో రైతుల రుణాల మాఫీని రొయ్యల రైతులకు వర్తింపజేయాలని సమావేశం ప్రభు త్వాన్ని కోరింది.



నారాయణ విద్యాసంస్థల్లోని విద్యార్థులు ఐ కేర్ మిషన్ నేతృత్వంలో నిర్వహించిన అంధుల గాత్ర కచ్చేరిలో మాట్లాడుతున్న ఎస్పీ మల్లారెడ్డి. వేదికపై మాజీ ఎమ్మెల్యే జెకె.రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వున్నారు.

# నియోజకవర్గాలకు కొత్త నెంబర్లు

అసెంబ్లీ నియోజకవర్గాల పునర్వి భజన కారణంగా జిల్లాలోని పలు నియోజకవర్గాల రూపురేఖలు మారడం, కొన్ని నియోజకవర్గాలు గల్లంతు కావడం తెలిసిందే. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు వుండిన ఇందుకూరుపేట మండలం క్రొత్తగా కోవూరు నియోజక వర్గంలో కలవనుంది. ఈ మేరకు అధి కారులకు ఉత్తర్వులు అందడంతో 238

**పునర్విభజనలో మార్పు**

నెంబరు నియోజకవర్గంగా సర్వేపల్లిలో వున్న ఇందుకూరుపేట, క్రొత్తగా 235 నెంబరు నియోజకవర్గమైన కోవూరు పరిధిలోకి మారింది. గతంలో జిల్లా లోని నియోజకవర్గాల క్రమసంఖ్య 100తో ప్రారంభం కాగా, దీనిలోనూ మార్పు జరిగింది. 100కు బదులు క్రమ సంఖ్య 200గా మారింది. ఎన్నికల కమీ షన్ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసింది. మొత్తం మీద నియోజక వర్గాల సీరి యల్ నెంబర్లు, పోలింగ్ బూత్‌ల నెం బర్లు మారడం చర్చనీయాంశమయ్యింది.

# కలువాయిలో రెండు కొప్పుల లడాయి!

రెండు కొప్పులు ఒక చోట చేరితే గొడవలేనని పెద్దలు చెప్పిన మాటను అక్షరాల రుజువు చేస్తున్నారు కలు వాయి మండల ఎంపిపి, ఎంపిడిఓ. ఒకరు మండలానికి మహిళా అధికా రిణి, మరొకరు మహిళా ప్రజా ప్రతి నిధి. కానీ ఇద్దరి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటుంది. ఎంపిపినైన తనకు ఎలాంటి గౌరవం ఇవ్వడం లేదని, విష యాలు తనకు తెలియకుండానే ఎంపిడిఓ నిర్ణయాలు తీసుకుంటూ అవ మానపరుస్తున్నారని ఎంపిపి మంజు రాణి కన్నీళ్లు పెడుతుండగా, నేను ఎవ రికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు, ఈ మండలం కాకపోతే మరో మండలం అంటూ పెడసరంగా సమా

**ఎమ్పీడిఓ, ఎమ్పీపీని చూపి విస్తుపోతున్న జనం**

ధానం చెబుతున్నారు ఎంపిడిఓ ఇందిర. ఇటీవల జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరునాడే మండల సర్వ సభ్య సమావేశంలో వీరిద్దరి మధ్య మరో గొడవ జరిగింది. ఎంపిపికి తెలి యజేయకుండానే ఎంపిడిఓ సమావేశం తేదీ ఖరారు చేశారు. ఈ తేదీని మార్చా లని ఎంపిపి కోరినా, మార్చేది లేదంటూ ఎంపిడిఓ తెగేసి చెప్పడం, సమావేశం లోనూ ఆమె తీరు ఎంపిపి మంజురా ణిని మనస్తాపానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యక్రమాల అమలు, నిధుల వినియోగం గురించి కనీస సమాచారం రావడం లేదని, అదేమని ప్రశ్నిస్తే పత్రి కల్లో న్యూస్ వస్తుంది చూసి తెలుసు కొండని నిర్లక్ష్యంగా సమాధానమిస్తోం దని ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు. గతంలోనూ ఎంపిడిఓ ఇందిర; మర్రి

తరువాయి 14వ పేజీలో



కాంగ్రెస్‌పార్టీ తరపున రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేసిన ఎ.ఎం.ఖాన్‌ను అభినందిస్తున్న నెల్లూరు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్.ఎ.ఎం.హుస్సేనీ, బాషామొహిద్దీన్, జరీఫ్, గయాజ్.



కోవూరులో అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి, కోవూరు, నెల్లూరు ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వివేకానందరెడ్డి.

# ఆత్మకూరు అయ్యోర్ల తీరే వేరు

పాఠశాలల్లో విద్యార్థులకు చదువుచెప్పి, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అయ్యోర్లు విధులకు ఎగనామం పెట్టి బోధనేతర విధులకు అర్రులు చాస్తున్నారు. ఒకవైపు టీచర్ల సంఘాలు తమకు బోధనేతర విధులు వేయవద్దని, పాఠశాలలకే పరిమితం చేయాలని డిమాండ్ చేస్తుంటే, ఆత్మకూరు నియోజక వర్గంలోని అయ్యోర్ల పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా వుంది. అసలు కంటే కొసరే ముద్దన్నట్లు స్కూలుకు పోయి పాఠాలు చెప్పేదానికంటే అదనపు పనులు చేసేందుకు మొగ్గు చూపుతు న్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్,

**డబ్బులొచ్చే డ్యూటీలే కావాలి!**

పదవ తరగతి పరీక్షలలో ఇన్విజిలేషన్ డ్యూటీలు వేయించుకునేందుకు పై రవీలు చేస్తూ, అధికారుల అనుమతి పొందేందుకు నానా తంటాలు పడుతు న్నారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధికారు లతో సిఫార్సు చేయించుకొంటున్నా రంటే ఉపాధ్యాయులు ఎంతగా ఈ డ్యూటీలకు ఆరాట పడుతున్నారో అర్థం

తరువాయి 14వ పేజీలో

# ఆదాలను ఆకర్షించను విందులు

నాయకుల కరుణాకటాక్షాలు పొందేందుకు, వారి అనుగ్రహం తమపై ప్రస రించేలా చూసుకొనేందుకు చోటాలు నానా తంటాలు పడుతుంటారు. ఈ కోవలోనే సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మరింత చేరువ కావడానికి, ఆయన అనుగ్రహం పొందేందుకు జాఫర్‌సాహెబ్, సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ ఛానళ్ల ఛైర్మన్లు నెల్లూరు పివిఆర్ గార్డెన్స్‌లో ఆదివారం పెద్దసభ పెట్టి భారీ విందు ఏర్పాటు చేశారు. ఈ విందు ద్వారా రైతులు, నాయకుల దృష్టిలో పడడానికి పెద్ద ప్రయత్నమే చేశారు. ఈ విందుకు విచ్చే సిన ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి

**నీటి సంఘాల నేతల ఎత్తుగడ!**

ఉత్సాహంగా ప్రసంగించారు. కృష్ణా పట్నం పోర్టు, విద్యుత్ ప్రాజెక్టులు, పరి శ్రమల రాకతో మహర్దశ వచ్చింద న్నారు. నెల్లూరు బ్యారేజీకు 147కోట్లు, సర్వేపల్లి కాలువకు 80కోట్లు, జాఫర్ సాహెబ్ కాలువకు 86కోట్లు, కాలువ లైనింగ్ పనులకు 101కోట్లు, పొర్లుకట్ట పనులకు 50కోట్లు మంజూరయ్యి, వరి గొంద కాల్వ క్రింద 5543 ఎకరాలు,

తరువాయి 14వ పేజీలో



అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆయనతో కలసి ఉద్యమాల్లో పాల్గొన్న న్యాయవాది అనంతరామయ్య, సంఘ సేవకుడు గండవరం సేతురామిరెడ్డిలను సత్కరిస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి. ప్రక్కన కలెక్టర్ రాంగోపాల్, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ఎస్పీ మల్లారెడ్డి వున్నారు.

# ప్రశ్నాపత్రాల ముద్రణలో కిరికిరి!

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఉపాధ్యాయులు, ప్రయివేటు పాఠశాలలకు సంబంధించిన విషయాలన్నీ ఇక్కడ పరిష్కరించాలి. ఇక్కడకు వచ్చే ప్రతి ఉపాధ్యాయుడు, పాఠశాలల యాజమాన్యాల నుంచి ముడుపులు ముట్టందే పనులు చక్కబెట్టరు కార్యాలయ సిబ్బంది.

ఉపాధ్యాయులకు రావాల్సిన, అరియర్స్, ఇతర బిల్లుల విషయంలో ఎటువంటి మొహమాటం లేకుండానే మాముళ్లు డిమాండ్ చేస్తుంటారు. ఇక్కడకు వచ్చిన ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యం గౌరవప్రదమైన వృత్తిలో వున్న వారన్న విషయం తెలిసినా కూడా లంచాల కోసం పీడిస్తుంటారు. ప్రస్తుతం పరీక్షల నిర్వహణపై దృష్టిసారించి మామూళ్ల వసూళ్లలో వున్నారు సిబ్బంది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు సంబంధించి మూడు, ఆరు నెలలు, సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుంటారు. 6,7,8,9 తరగతులకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "కామన్ ఎగ్జామినేషన్ బోర్డు" తయారు చేస్తుంటుంది.

దీనికిగాను ప్రభుత్వ పాఠశాలలు కొంత నగదు, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు మరి కొంత నగదును ప్రశ్నాపత్రాల తయారీ నిమిత్తం కామన్ ఎగ్జామినేషన్ బోర్డుకు జమచేస్తారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని పాఠశాలలు బోర్డు తయారుచేసిన ప్రశ్నాపత్రాలనే వినియోగించాలి.

అయితే ఇక్కడ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు పాఠశాలలు వ్యవహరిస్తుంటాయి. ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే కామన్ ఎగ్జామినేషన్ బోర్డు తయారుచేసిన ప్రశ్నాపత్రాలను వినియోగిస్తుండగా, ప్రయివేటు విద్యా సంస్థలు స్వంతంగా తయారుచేసిన ప్రశ్నాపత్రాలను వాడుతున్నారు. ఇది విద్యాశాఖ నిబంధనలకు పూర్తి విరుద్ధం.

ప్రయివేటు విద్యాసంస్థలు ప్రశ్నాపత్రాలను స్వంతంగా తయారు చేసుకునేందుకు విద్యాశాఖ అధికారులే అనధికారికంగా అనుమతి ఇస్తుంటారు. అనధికారికంగా అనుమతినిచ్చేందుకు ప్రయివేటు విద్యాసంస్థల నుంచి భారీగానే విద్యాశాఖ అధికారులకు ముడుపులు అందుతాయి.

ఎందుకంటే విద్యాశాఖ ముద్రించే ప్రశ్నాపత్రాలకు అయ్యే ఖర్చును కూడా ప్రయివేటు విద్యాసంస్థలు భరిస్తుంటాయి. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యం తన సంస్థలో చదివే విద్యార్థుల నుంచి పరీక్షఫీజులు భారీగానే వసూలు చేస్తాయి. ఎల్.కె.జి నుంచి 9వ తరగతి వరకు ప్రశ్నా పత్రాల ఫీజుగా వంద నుంచి రెండు వందల రూపాయల వరకు విద్యార్థులు చెల్లిస్తుంటారు. ఇందుకు ఎటువంటి రశీదులు కూడా ఇవ్వరు. అదే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల నుంచి ఏ విధమైన పరీక్ష ఫీజు వసూలు చేయరు.




నెల్లూరు డిఇఓ కార్యాలయం పలు కుంభకోణాలకు నెలవు.

కామన్ ఎగ్జామినేషన్ బోర్డులో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో హెడ్మాష్టర్లు సభ్యులుగా వుంటారు. ఈ బోర్డుకు కన్వీనర్‌గా జిల్లా విద్యాశాఖాధికారి వ్యవహరిస్తారు. కార్యదర్శిగా గుర్తింపు పొందిన పెద్ద పాఠశాల హెడ్‌మాస్టర్ వుంటారు. కార్యదర్శి ఇతర సభ్యులు నామమాత్రంగానే బాధ్యతలు నిర్వహిస్తుంటారు. అన్ని విషయాలూ డిఇఓ ఆధ్వర్యంలో జరిగిపోతుంటాయి.

ప్రయివేటు విద్యాసంస్థలు ముందుగానే సిలబస్‌ను పూర్తిచేస్తాయి. అనంతరం సంవత్సరాది పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ప్రశ్నాపత్రాలను తయారుచేసుకొని సిద్ధంగా వుంచుకుంటాయి. అదే ప్రభుత్వ పాఠశాలలో అయితే ఏప్రిల్ నెల వచ్చినా కూడా సిలబస్ పూర్తి కాకుండా వుంటుంది. దీని కారణంగా ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యం తమ ప్రశ్నాపత్రాలను తామే ముద్రించుకునే విధంగా విద్యాశాఖ అధికారులకు ముడుపులు చెల్లించి అనుమతి పొందుతుంటారు.

తొరవ 14వ పేజీలో

## సినిమా సమీక్ష

అల్లూరు రహీం

# పిచ్చి పట్టెచ్చే ప్రేమాభిషేకం!

తెలుగు పరిశ్రమలో మంచి డిమాండ్ వున్న హాస్యనటుడు వేణుమాధవ్. పూర్వాశ్రమంలో మిమిక్రీ చేస్తుండిన వేణుమాధవ్‌ను దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి గుర్తించి, సాంప్రదాయం చిత్రంలో ఓ కామెడీరోల్ ఇవ్వడంతో ఆయన వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేనంతగా బిజీ అయిపోయాడు. ఉత్తమ హాస్యనటునిగా ఈ యేడాది నంది అవార్డు కూడా అందుకోనున్న ఆయన హీరోగా నటించి ఇటీవల విడుదలైన 'భూ కైలాస్' చిత్రం అట్టర్‌ఫ్లాప్ అయ్యింది. అయినా వేణుమాధవ్‌లో హీరో అనిపించుకోవాలన్న కోరిక తగ్గలేదు. స్వంతంగా సావిత్రి సినిమా పతాకం స్థాపించి తనే నిర్మాతగా ప్రేమాభిషేకం చిత్రాన్ని తీసాడు. దర్శకుడు దాసరి నారాయణరావు, అక్కినేని నాగేశ్వరరావు, శ్రీదేవి, జయసుధల కాంబినేషన్‌లో తీసిన సూపర్‌హిట్ చిత్రం 'ప్రేమాభిషేకం' మూలకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తీసారు. ఈ సినిమా వాల్‌పోస్టర్లు, టైటిల్‌లోనూ మూలకథ దాసరి నారాయణరావు అని వేసారు. చరిత్రలో తన పేరును చిరస్థాయిగా నిలబెట్టిన 'ప్రేమాభిషేకం' కథను వేణుమాధవ్ కిచ్చి ఖాసీ ఆయ్యేలా చేసిన దాసరి నారాయణరావును, పరమ చండాలంగా తీసిన ఈ చిత్ర దర్శకుడు ఎస్.ఎస్.విక్రమ్ గాంధీని ఆంధ్ర ప్రేక్షకులు క్షమించరు. కామెడీట్రాక్‌తో జనాన్ని ఆకట్టుకోవాలని అరడజను మంది రచయితలతో వ్రాయించిన ట్రాక్‌లో పస లేకుండా పోయింది. ఈ చిత్రంలో వేణుమాధవ్ పాత, కొత్త సినిమా హీరోలను పలు సన్నివేశాల్లో అనుకరించను ప్రయత్నించాడు. సాధన లేకపోవడం వల్ల చిరంజీవి, పవన్ కళ్యాణ్ గొంతులను అనుకరించ లేక చతికిలబడ్డాడు. పాత ప్రేమాభిషేకంలోని వందనం... అభివందనం పాటను వెస్ట్రన్‌స్టైల్, ఆగదు ఏనిమిషం పాటను కటింగ్‌గా చిత్రీకరించడంలో దర్శకుడు విక్రమ్ గాంధీ విఫలమయ్యాడు. మహానటుడు అక్కినేనిని అనుకరించే ప్రయత్నంలో ఆవకాయ ముక్కాలా, నీకు నాకు సెట్ అయ్యింది పాటల్లో వేణుమాధవ్ డ్యాన్స్ పేలవం. కొత్త ప్రేమాభిషేకంలో జొప్పించిన ముంబాయి మాఫియా ట్రాక్‌లో శ్రీహరి నటన అతిగా తోచగా, నాగబాబు పాత్ర ఎందుకో అర్థమే కాదు. ఈ చిత్రంలో తెలుగు పరిశ్రమలోని హాస్యనటులు బ్రహ్మానందం, సునీల్, ఎం.ఎస్.నారాయణ, ఉత్తేజ్, కొండవలస, గీతాసింగ్, ఆలీ, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, కృష్ణభగవాన్, తెలంగాణా శకుంతల ఇత్యాదులంతా కనిపిస్తారు. కానీ కథలో కలసిన పాత్రలు బ్రహ్మానందం, సునీల్‌వే. చివరి సన్నివేశంలో ఫ్యాక్షనిస్ట్‌గా కొండవలస వీపు దగ్గర నుంచి కత్తి తీస్తూ రక్తసిక్తమయ్యి బోర్లా పడే సన్నివేశం కాసింత నవ్వు తెప్పిస్తుంది. చిత్రమంతా పంచ్ డైలాగులు కనిపిస్తాయి. హైదరాబాద్ జియే జియే తక్ జిందాబాద్, శోభనం అప్పుడు సుఖం... పిల్లలు పుట్టాక నరకం, అనుమానం... క్యాన్సర్ రెండే జబ్బులు మాత్రమే పేలాయి. చేతులు కాల్చిన ప్రేమాభిషేకంతోనైనా వేణుమాధవ్ హీరో ప్రయోగాలు వదలి కామెడీ వరకు తృప్తి పడితే పదికాలాలు పరిశ్రమలో మనగలుగుతాడు.



ప్రేమాభిషేకంలో వేణుమాధవ్, రుతిక, గీతాసింగ్, ప్రియామోహన్.

చిత్ర కథలోనికి వెళ్తే రాయలసీమ ప్రాంతానికి చెందిన నాగేశ్వరరావు (వేణుమాధవ్) తన మేనమామ కుమార్తె గజలక్ష్మి (గీతాసింగ్)తో పెళ్లి తప్పించుకోను హైదరాబాద్‌లోని మిత్రుడు మురళీ మోహన్ (సునీల్) దగ్గర చేరుతాడు. చిలుకూరు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో

తొరవ 15వ పేజీలో



# బెంగాల్‌కు బిపాస

ఆసియాలోనే-సెక్సీయెస్ట్ హీరోయిన్‌గా కితాబు నందుకొన్న బిపాసబసు ఈ మధ్య తన ప్రియుడు జాన్‌అబ్రహాంను వదలిపెట్టి రెండు వారాలు బెంగాల్‌లో గడపడం చర్చనీయాంశ మయ్యింది. జాన్‌పై ఎవరి కళ్లు ఎప్పుడు పడతాయోనని బిపాస బెంగ. అందుకే అతడ్ని వదలి ఎక్కడికీ వెళ్లదు. విదేశాలకు షూటింగ్‌లకు వెళ్లినా జాన్ ప్రక్కన వుండాల్సిందే. కానీ రీతుపర్ణఘోష్ నిర్మిస్తున్న బెంగాలీ చిత్రం 'సాబ్ చరిత్రాయ్ కాల్పనిక్'లో బిపాసది ప్రత్యేక పాత్ర. ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసి నటించాలన్న లక్ష్యంతో రెండు వారాల పాటు సెల్‌ఫోన్ ఆపేసి ఆ చిత్ర షూటింగ్‌లో పాల్గొంది. 1996 తర్వాత బిపాస కలకత్తాకు రావడంతో ఆమె బంధువులు, స్నేహితులు, అభిమానులు ఈ చిత్రం షూటింగ్‌కు వెళ్లి కలిసారు. ఈ ఆనందంలో ఆమె తనను మరవడంపై జాన్‌అబ్రహాం రుసరుసలాడడం, ఆమె ఓ తీపి ముద్దివ్వడంతో ఈ విషయం పరిసమాప్త మయ్యింది.

# తెలుగు తెరపై కొత్త హీరోయిన్



బాలీవుడ్‌లో అచ్చం ఐశ్వర్యారాయ్‌నే తలపించేలా వున్న హీరోయిన్ స్నేహాఉల్లాల్ పరిశ్రమలో త్వరితగతిన అందరినీ ఆకర్షించింది. ఐశ్వర్యారాయ్ మాజీ ప్రియుడు సల్మాన్‌ఖాన్ మురిసిపోతూ స్నేహాఉల్లాల్‌తో కలసి 'లక్కీ' చిత్రంలో నటించాడు. కానీ స్నేహాఉల్లాల్‌కు 'లక్' కలసి రాలేదు. ఈ చిత్రం పెద్దగా ఆడలేదు. వాస్తవానికి స్నేహాఉల్లాల్ లక్కీ కంటే ముందు తొలిప్రేమ ఫేం దర్శకుడు కరుణాకర్ తెలుగులో తీసిన 'ఉల్లాసంగా ఉత్సాహంగా' చిత్రంలో నటించింది. హీరో కూడా కొత్తవాడవ్వడం, బిజినెస్ జరగడంలో ఆలస్యం మూలంగా ఈ చిత్రం కాస్త ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తమాషా ఏమిటంటే మోహన్‌బాబు కుమారుడు మనోజ్‌కుమార్ సరసన 'నేను నీకుతెలుసా' చిత్రంలో స్నేహాఉల్లాల్ నటించింది. కానీ ఈ చిత్రం కూడా ఇంకా విడుదల కాలేదు. ఈ రెండు తెలుగు చిత్రాలు విడుదలైతే తనను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న నమ్మకాన్ని స్నేహాఉల్లాల్ వ్యక్తం చేస్తుంది.



# మేమేం తక్కువ కాదు!

మంగతాయారు టిఫిన్ సెంటర్ చిత్రం మంచి కలెక్షన్లు సాధించడంతో మరో చిత్రంలో హీరోయిన్‌గా ముమైత్‌ఖాన్ బుక్ అయ్యింది. తనకు నృత్యాలు తప్ప నటన గూర్చి పెద్దగా తెలియదంటుందీ అందాల భామ. చేసే పనిలో చిత్తశుద్ధి, కష్టపడేతత్వం వుంటే ఏ విషయంలోనైనా నెగ్గుక రావచ్చంటుంది. ఏ రంగంలోనైనా ఆడ, మగ సమానమే. అసలు అలా విడదీసి చూడటమే తప్పు. మహిళలు ఏ విషయంలోనూ మగాళ్లకు తీసిపోరు. నేను నమ్మే సిద్ధాంతమే అది. ఎంత సంపాదించామన్నది అనవసరం. వున్న రంగంలో ఎంత మంచి పేరు తెచ్చుకున్నాం అన్నదే ముఖ్యం. మన పరోక్షంలో నలుగురు మంచిగా మాట్లాడుకోవాలని చెప్పుకొచ్చింది ముమైత్. ఐటెం సాంగ్‌కు 10లక్షలు, హీరోయిన్‌గా నటించను 50 లక్షలు నిలబెట్టి వసూలు చేస్తున్న ముమైత్‌ఖాన్ తెలుగు పరిశ్రమలోనే కొనసాగు తాననంటుంది.

# ప్రియమణి ఎక్కడ?



పెళ్లైనకొత్తలో చిత్రం ద్వారా ప్రియమణి మహిళా ప్రేక్షకులకు దగ్గరైనా, యమదొంగ చిత్రం ఆమెకు యువతలో ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టింది. ఈ సినిమా తర్వాత ఆమెకు మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని అందరూ భావించారు. అయితే తరుణ్ సరసన నటించిన 'నవ వసంతం' తర్వాత ఆమెకు చిత్రాలే లేవు. తమిళ ప్రేక్షకులు తనను గ్లామర్ పాత్రలలో రిసీవ్ చేసుకోగా తెలుగులో మాత్రం ఫ్యామిలీ పాత్రలకు ఎందుకు పరిమితం చేస్తున్నారన్నది ప్రియమణికి అర్థం కావడం లేదట. అప్పటికి కొన్ని వెబ్‌సైట్‌లకు ప్రియమణి తన అందాల ఫోటోలను అందజేసినా ఫలితం లేదు. తెలుగులోని అగ్ర హీరోల సరసన నటిస్తానన్న ఆశలు నెరవేరలేదు. నవవసంతం తర్వాత ఇప్పటిదాకా ఆమె నటించిన మరో సినిమా విడుదల కాకపోవడంతో ప్రియమణి కెరీర్ ప్రశ్నార్థకంగా మారిందనే గుసగుసలు ఫిల్మ్‌నగర్‌లో విన్పిస్తున్నాయి. తమిళంలో బిజీగా వుండడంతో ఈ వ్యవహారాలేవీ ప్రియమణి పట్టించుకోవడం లేదు.

# పారిశ్రామిక ప్రగతి ప్రదాతకు స్వాగతాంజలి






రైతు సంక్షేమమే రాజ్య సంక్షేమమని గుర్తించి
మీరు చేపట్టిన ప్రాజెక్టులతో
చరిత్రలో మీ పేరు సుస్థిరం.

పారిశ్రామిక ప్రగతితో యువతకు
ఉపాధి లభించి స్వయం సంవృద్ధితో
కుటుంబాలు కళకళలాడాలని
మీరు ఏర్పాటు చేయిస్తున్న ఆర్థిక మండళ్లతో
రాష్ట్ర రూపురేఖలే మారిపోనున్నాయి.

సింహపురికి ప్రపంచ పారిశ్రామిక పటంలో
ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేయడం కోసం
ఇఫ్కో కిసాన్ సెజ్, అపాచి సంస్థ విస్తరణ శంకుస్థాపనలు
స్వర్ణముఖి బ్యారేజ్ ప్రారంభోత్సవాలకు
జిల్లాకు విచ్చేస్తున్న మీకు
స్వాగతం... సుస్వాగతం.



**డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి**
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు

**వాకాటి నారాయణరెడ్డి**
ఛైర్మన్, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్

# ప్రథమ వర్ధంతి



విజయుడు ........ అజేయుడు ........ అమరుడు

శ్రీ వ్యయనామ సంవత్సర ఫాల్గుణమాస బహుళపక్ష సప్తమి తిథియుక్త

మరణం
11-03-2007

శ్రీ సర్వజిత్‌నామ సంవత్సర ఫాల్గుణ మాస బహుళపక్ష సప్తమి తిథియుక్త

సంవత్సరీకము
29-03-2008

జననం : 06-12-1951

## కీ॥ శే॥ చిట్టమూరు విజయ కుమార్ రెడ్డి

చీఫ్ ఇంజనీరు, తెలుగుగంగ ప్రాజెక్ట్, శ్రీకాళహస్తి

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః!
నచైనం క్లేదయ న్త్యాపో, నశోషయతి మారుతః!!

నిరంతరం శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు, మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిల పరుచుకుంటాం.

దివి నుంచి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ...

మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... అశృనయనాలతో...

భార్య : శ్రీమతి చిట్టమూరు వసంతకుమారి

చిట్టమూరు వాసుదేవరెడ్డి (అనుజుడు) - చిట్టమూరు మహతి (మరదలు) - చిట్టమూరు మహర్షిరెడ్డి (అనుజుని కుమారుడు)

శ్రీమతి & శ్రీ చిట్టమూరు వీరరాఘవరెడ్డి కుటుంబసభ్యులు

శ్రీమతి & శ్రీ చిట్టమూరు వెంకటశేషారెడ్డి కుటుంబసభ్యు లు

శ్రీమతి & శ్రీ చిట్టమూరు హరిశ్చంద్రారెడ్డి కుటుంబసభ్యులు

శ్రీమతి & శ్రీ చిట్టమూరు గోపాల కృష్ణారెడ్డి కుటుంబసభ్యులు

చిట్టమూరు & ముంగమూరు సోదరులు

రాజవోలుగ్రామం, ఎ.ఎస్.పేట మండలం, నెల్లూరు జిల్లా.

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.